VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 02-03-2024 సంపుటి : 06 సంచిక : 173 పేజీలు : 8 వెల : రూ 3-00

# మారీచులతో యుద్ధం చేస్తున్నా





**పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన**
**ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక**
**జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువులే ఆగిపోతాయి**
**కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన**
**జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల**





విజయవాడ,మార్చి1 ):ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టుకోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్ధులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్ధుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన' పథకం కింద అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య, ఈ చెరగని ప్రేమానురాగాల మధ్య, దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం పామర్రు నుంచి చేస్తున్నానని అన్నారు. ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని అన్నారు. ఆలోచన చేయమని అడుగుతున్నా. గతానికి ఇప్పటికి మధ్య చిన్న తేడా చెబుతా. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, అర్హత ప్రమాణాలను పెంచాం. ఇన్ కమ్ లిమిట్స్ పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్ కమ్ లిమిట్ ను, ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం అని వివరించారు. గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రాకూండా పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నాం అని వివరించారు. విద్యాదీవెనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నాం. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్ ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుం దన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవత్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో 1100 కోట్లు కలుపుకొంటే.. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు. లా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చాం.

# సునీత ముసుగు తొలగిపోయింది

**ఆమె ఎవరి మనిషో తేలిపోయింది**
**వివేకా హత్య ఎప్పుడు జరిగిందో తెలియదా**
**కౌంటర్ అటాక్ చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి**



అమరావతి,మార్చి1 ): వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడని, మరి అలాంటప్పుడు ఈ కేసు కేసు గురించి సునీత ఆయన్ని ఎందుకు నిలదీయలేకపోయిందో చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సునీత చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వైఎస్సార్సీపీకి ఆనాడు పూర్తి మెజార్టీ ఉంది. విజయమ్మను ఓడించాలనుకుని వివేకాను దగ్గరకు తీసుకున్నారన్నారు. అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?.. చంద్రబాబు, బీటెక్ రవి కాదా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారని ప్రశ్నించారు. సునీత ఈ రోజు ముసుగు తీసేసింది. ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయిందన్నారు. ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికీ అర్థమవుతుంది. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావులా మారారని ఆరోపించారు. వివేకా హత్య జరిగింది చంద్రబాబు హయాంలోనే. నాలుగైదు రోజుల్లో తేలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు. మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా అని ప్రశ్నించారు. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకున్నారని.. ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. వివేకా కేసులో సునీత కుటుంబ సభ్యులపై కూడా అనుమానాలు ఉన్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుందని స్పష్టం చేసారు. బీజేపీతో కలిసిపోయినట్లు చంద్రబాబు చెప్తున్నారని.. బీజేపీతో పొత్తు పెట్టుకోవా లని చంద్రబాబు ఎదురు చూస్తున్నారని అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. టీడీపీ ఎన్డీయేలో కలిస్తే మంచిదే కదా .. ఇప్పటికైనా ముసుగులు అన్ని తొలగిపోతాయన్నారు. విజన్ పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఎవరి కోసం పని చేస్తున్నారని ప్రస్నించా రు.24 సీట్లను పవన్ 240 సీట్లు అనుకుంటున్నట్టున్నాడు. తాడేపల్లి గూడెం సభ అట్టర్ ఎ÷-లాప్. తొలి సమావేశం తోనే టీడీపీ, జనసేన పొత్తు ఫెయిల్ అని తేలిపోయింది.

# జనసేనకు చేగొండి గుడ్‌బై

**వైకాపాలో చేరిన సూర్యప్రకాశ్**

గుంటూరు,మార్చి1 : జనసేనకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని సీఎం కార్యాలయానికి వచ్చిన ఆయన.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనసేనాని తీరును ఎండగట్టారు. పార్టీ నేతలతో కూడా మాట్లాడే టైం లేదా?.. కనీసం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయలేరా? అని పవన్‌ను ప్రశ్నించారు సూర్యప్రకాశ్. 'జనసేనలో నేను పని చేసిన ఈ ఆరేళ్లలో అరగంట మాత్రమే నాతో పవన్ మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా.. చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారు. సామాజిక న్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదు. జనసేనలో మాట్లాడే స్వేచ్ఛ ఉండదని సూర్యప్రకాష్ అన్నారు. మాటలు తప్ప ఎవరి మాటలూ వినరు. సలహాలు సూచనలు ఇవ్వొద్దనే నాయకుడ్ని పవన్నే చూశా. ఇలాంటి వ్యక్తి పార్టీని నడిపేకంటే క్లోజ్ చేసి ఇంట్లో కూర్చుంటే మంచిది. అవసరం ఉన్నంతసేపు హరిరామజోగయ్యని వాడుకున్నారు.

# హైదరాబాద్ మరో ఘనత..

**త్వరలో పౌర విమానయాన పరిశోధనా కేంద్రం ప్రారంభం**



ఢిల్లీ: దేశంలోనే ముఖ్య సిటీ అయిన హైదరాబాద్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వైద్య, వైద్, ఉపాధి రంగాలకు కేరాఫ్ అడ్రన్ హైదరాబాద్. ఇక భాగ్య నగరం విమానయాన సేవల్లోనూ ముందుండబోతోంది. ఈ మేరకు మార్చి 5న హైదరాబాద్ లో అంతర్జాతీయ స్థాయి పౌర విమానయాన పరిశోధనా కేంద్రం (సీఏఆర్ వో) దేశంలోనే తొలి 'గృహ-5' ప్రామాణిక భవనం ప్రారంభంకానుంది. ఈ మేరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభంకాబోతోంది. ఇక ఆదిలాబాద్ లో రూ.6 వేల కోట్లతో ఎన్టీపీసీ నిర్మించిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మార్చి 4న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మోడీ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న ఈ నగరానికి ఇకపై కారోతో మరో ఘనత దక్కుతుందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల పౌరవిమానయాన పరిశోధన సంస్థ పౌరవిమానయాన రంగంలో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు కానుంది. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కేంద్రాన్ని తొలిసారిగా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో విమానయాన రంగంలో జరగబోయే సాంకేతిక మార్పులకు అవసరమైన అత్యాధునిక, సాంకేతిక పరిశోధనలు నిర్వహిస్తామన్నారు. ఎయిర్ పోర్ట్స్ అండ్ ఎయిర్ నావిగేషన్ రీసెర్చ్ ఫెసిలిటీస్, ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ కమ్యూనికేషన్స్ డొమైన్ లో సిమ్యులేటర్లు, విజువలైజేషన్ అండ్ అనాలిసిస్ ల్యాబ్స్, సర్వైలెన్స్ ల్యాబ్స్ నావిగేషన్ సిస్టమ్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ థ్రెట్ అనాలిసిస్ ల్యాబ్స్, డేటా మేనేజ్ మెంట్ సెంటర్, ప్రాజెక్ట్ సపోర్ట్ సెంటర్, సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అండ్ టూల్స్ సెంటర్, నెట్ వర్క్ ఇన్ ఫ్రా సెంటర్ ఉన్నాయి. మార్చి 5న మోదీ ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా రామగుండం ఎన్టీపీసీ థర్మల్ పవర్ ప్లాంట్ లో భాగంగా రూ.6 వేల కోట్లతో నిర్మించిన 800 మెగావాట్ల ఎన్టీపీసీ థర్మల్ పవర్ ప్లాంట్ ను మార్చి 4న ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. గత ఏడాది అక్టోబర్ లో నిజామాబాద్ పర్యటన సందర్భంగా మోడీ 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ స్థలాన్ని ప్రారంభించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభంతో థర్మల్ విద్యుత్ కేంద్రాల మొత్తం సామర్థ్యం 1,6000 మెగావాట్లకు చేరనుంది. తెలంగాణ ప్రజల గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ అవసరాలను థర్మల్ విద్యుత్ కేంద్రాలు తీరుస్తున్నాయన్నారు.

# టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు

**అణచివేతే లక్ష్యంగా వేధింపులు**
**గవర్నర్‌కు చంద్రబాబు లేఖ**

అమరావతి,మార్చి1 :టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ వైసీపీ.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. వైసిపి అధికార దుర్వినియోగంపై లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్ఆర్డీఆర్ఐ దుర్వినియోగాన్ని లేఖలో తెలిపారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఏపీఎస్ఆర్డీఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను టా÷-గ్గ÷ట్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ॰ కేవలం టీడీపీ నేతలను వేధించడమే ఏపీఎస్ఆర్డీఆర్ఐ పనా?.. ఏపీఎస్ఆర్డీఆర్ఐ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదు చేసిందని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు

# వైకాపాలోకి పులివెందుల టిడిపి నేత

**సిఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరిన సతీష్ రెడ్డి**

అమరావతి,మార్చి1(ఆర్ఎన్ఎ):పులివెందుల టీడీపీ నేత సతీష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోకి చేరారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, 27 సంవత్సరాలుగా తాను టీడీపీ కోసం పని చేశానని, తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆహ్వానించారని పేర్కొన్నారు. నాతో వైఎస్సార్‌సీపీ నేతలు టచ్‌లోకి వచ్చాక చంద్రబాబు రాయబారం పంపారు. ఇంతకాలం పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు తన స్వార్థం కోసం మళ్లీ రాయబారం చేశారు.

# సంపాదకీయం

శనివారం 02-03-2024

## తప్పుచేసిన వారే అరచిగీపెడతారు !

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బిఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు.ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తదాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచు కొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రామల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ డానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరింత టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా ఎదురుదాడి పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానేతెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్లగొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది.పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

## దమ్ముంటే ఆ ఇద్దరిని తమిళనాడు నుంచి పోటీ చేయించండి.. బీజేపీకి అన్నాడీఎంకే సవాల్



చెన్నై : తమిళనాడులో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరిగిందని భావిస్తే.. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌ను లోక్‌సభ ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచి పోటీ చేయించాలని బీజేపీకి అన్నాడీఎంకే సీనియర్ లీడర్ కేపీ మునిసామి సవాల్ విసిరారు. నిర్మలా సీతారామన్, జైశంకర్ ఇద్దరు కూడా తమిళనాడు వాసులే.ఈ సందర్భంగా మునిసామి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నమలైని ఈ వేదిక నుంచి ఒక్కటే అడుగుతున్నాను. తమిళనాడులో మీ పార్టీకి మద్దతు పెరిగిందని మీరు భావిస్తే.. ఇక్కడ్నుంచి వారిద్దరిని పోటీ చేయించాలన్నారు. బీజేపీకి దమ్ము, ధైర్యం ఉంటే.. తమిళ ప్రజలు తమను ఆదరిస్తారన్న నమ్మకం ఉంటే.. రాష్ట్రంలోని ఏ లోక్‌సభ నియోజకవర్గం నుంచైనా పోటీ చేయించి, గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తమిళ ప్రజలు తగినబుద్ధి చెబుతారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాజ్యసభ ఎంపీలుగా కొనసాగుతున్న నిర్మలా సీతారామన్, జైశంకర్.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని బీజేపీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో తమిళనాడు రాష్ట్రం నుంచే వారిద్దరూ పోటీ చేస్తారని ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో మునిసామి తీవ్రంగా స్పందించారు.

## డైరెక్టర్ క్రిష్ ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో విచారణ

హైదరాబాద్,మార్చి 1, రాడిసన్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. మిగతా వాళ్ల సంగతి పక్కనబెడితే ఈ కేసులో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్ పేరు ప్రముఖంగా వినిపించింది.ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. క్రిష్‌ని కూడా నిందితుడిగా చేర్చారు. విచారణకు హాజరు కావాలని కోరారు. దీనికి తొలుత ఒప?పుకొన్నాడు. కానీ ఆ తర్వాత రెండు రోజులు గడువు కావాలని శుక్రవారం వస్తానని పోలీసులతో చెప్పాడు. ఇప్పుడు హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించాడు. తాజాగా ఈ బెయిల్ పై హైకోర్టులో విచారణ జరగ్గా.. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా పడింది.ఈ క్రమంలోనే క్రిష్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు. వివేకానంద్ ఇచ్చిన స్టేట్‌మెంట్ వల్ల నన్ను నిందితుడిగా చేర్చారు. నేను డ్రగ్స్ తీసుకున్నాను అనడానికి ఆధారాలు లేవు. నన్ను కావాలనే ఈ కేసులో ఇరికించారు' అని క్రిష్ చెప్పుకొచ్చారు.అయితే రాడిసన్ డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు అయిన వివేకానంద్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే క్రిష్ పేరుని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇతడికి, క్రిష్‌కి మధ్య ఏ స్థాయిలో సంబంధాలు ఉన్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాలనుకుంటున్నారు. పనిలో పనిగా క్రిష్ నుంచి శాంపిల్స్ తీసుకొని పరీక్షలకు పంపించాలనేది పోలీసుల ప్లాన్. కానీ క్రిష్ మాత్రం తనకు సమయం కావాలని చెబుతూ, కోర్టులో బెయిల్ కోసం అప్లై చేశాడు.



## హైదరాబాద్ లో అత్యధికం... పెద్దపల్లిలో అత్యల్పం

హైదరాబాద్,మార్చి 1, (న్యూస్ పల్స్)టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ అందించింది తెలంగాణ ప్రభుత్వం. గురువారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. గత ప్రభుత్వంలో 5,089 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయగా? కొత్తగా ఈ నోటిఫికేషన్ ను ప్రకటించింది. మొత్తం 11,062 ఉద్యోగాల్లో?.2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 ఉద్యోగాలు ఉన్నాయి. గతంలో డిఎస్సీ దరఖాస్తు చేసుకున్న వారిని తాజా నియామకాలకు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. తాజా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా, పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం కొత్తగా మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 2024 మార్చి 4వ తేదీ నంచి పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ లో లో నోటిఫికేషన్ అందుబాటులోకి రానుంది. అదే రోజు నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది.కొత్తగా విడుదలై డీఎస్సీ నోటిఫికేషన్ లోని ఖాళీలను జిల్లాల వారీగా చూస్తే?. హైదరాబాద్ జిల్లాలో ఎస్జీటీ పోస్టులు 537 అత్యధికంగా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో కేవలం 21 మాత్రమే ఉండగా?. స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 176 ఉన్నాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 26 పోస్టులు మాత్రమే ఉన్నాయి.ఆదిలాబాద్ జిల్లాలో 74 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా ఎస్టీటీలు 209గా ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 383 ఎస్జీటీ ఖాళీలు ఉన్నాయి.హన్మకొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 158 ఉండగా... ఎస్జీటీ ఉద్యోగాలు 81 ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో చూస్తే...స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 99 ఉన్నాయి. ఎస్జీటీ ఉద్యోగాలు 161గా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 86 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా...224 ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో 84 స్కూల్ అసిస్టెంట్ లు ఖాళీగా ఉంటే... 137 పోస్టులు ఎస్జీటీలు ఉన్నాయి.అప్లికేషన్ ప్రాసెసింగ్ మరియు వ్రాత పరీక్ష కోసం చెల్లించాల్సిన రుసుము ఒక్కో పోస్ట్‌కు రూ.1000/- చెల్లించాలి. వేర్వేరు పోస్టులకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఒక్కో పోస్ట్‌కు విడిగా రూ. 1000/- రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసే ప్రతి పోస్ట్‌కు వేర్వేరు దరఖాస్తులను సమర్పించాలి. మార్చి4 వ తేదీ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో నెట్-బ్యాంకింగ్ ద్వారా ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. ఏప్రిల్ 2వ తేదీతో ఫీజు చెల్లింపు గడువు ముగియనుంది. ఏప్రిల్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి చేయడానికి దశల వారీ విధానాన్ని మార్చి 4వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకువస్తారు. గరిష్ట వయోపరిమితిని 46ఏళ్లుగా పేర్కొన్నారు.డిఎస్సీ 2024 ఉద్యోగాల భర్తీని కంప్యూటర్ ఆధారిత రిక్రూట్‌మెంట్ టెస్ట్ (అఃఖీ) కింది "ఆన్‌లైన్"లో నిర్వహిస్తారు. తెలంగాణలో 11 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. 1) మహబూబ్‌నగర్, 2) రంగారెడ్డి, 3) హైదరాబాద్, 4) మెదక్, 5) నిజామాబాద్, 6) ఆదిలాబాద్, 7) కరీంనగర్, 8) వరంగల్, 9) ఖమ్మం, 10) నల్గొండ మరియు 11) సంగారెడ్డి జిల్లాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

## మే 1 నుంచి రైల్వే ఉద్యోగులు నిరవధిక సమ్మె..

### అన్ని రైలు ఆపరేషన్స్ బంద్!

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న తమ డిమాండ్‌ను నెరవేర్చకుంటే మే నుంచి దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామని కేంద్రానికి రైల్వే ఉద్యోగులు అల్టిమేటం జారీ చేశారు.జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఏఈఖీూఖా) ఆధ్వర్యంలో పలు రైల్వే ఉద్యోగులు, కార్మికులు నిరవధిక సమ్మె సిద్ధమవుతున్నారు. మే 1వ తేదీ నుంచి అన్ని రైలు సర్వీసుల ఆపరేషన్‌ను నిలిపివేస్తామని హెచ్చరించారు.ఏఈఖీూఖా కోర్ కమిటీ సమావేశంలో మే 1, 2024 (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) నుండి ూఖా కోసం నిరవధిక సమ్మెను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు ఏఈఖీూఖా కన్వీనర్ మరియు ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తెలిపారు. "కొత్త పెన్షన్ స్కీమ్ స్థానంలో పాత నిర్వచించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌కు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి లేదన్నారు. దీంతో డైరెక్ట్ యాక్షన్ తప్ప వేరే ఆప్షన్ లేదు." అని అన్నారు. ఏఈఖీూఖా ఆధ్వర్యంలోని వివిధ యూనియన్ల ప్రతినిధులు సంయుక్తంగా మార్చి 19 న రైల్వే మంత్రిత్వ శాఖకు అధికారికంగా నోటీసు ఇస్తామని తెలిపారు. రైల్వే మంత్రిత్వ శాఖకు నోటీసు జారీ చేయాలని మంత్రిత్వ శాఖ నోటీసు ఇచ్చింది. మే 1, 2024న, అంటే అంతర్జాతీయ 'కార్మిక దినోత్సవం రోజున దేశవ్యాప్త సమ్మెకు



సిద్ధమవుతున్నారు ఉద్యోగులు, కార్మికులు. దీంతో అన్ని రైలు సేవల ఆపరేటింగ్ నిలిచిపోనుంది. ఏఈఖీూఖా ఆధ్వర్యంలో పాల్గొన్న అనేక ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు కూడా రైల్వే ఉద్యోగులతో పాటు సమ్మెకు దిగనున్నాయి. 'ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మేము అనేక నిరసనలు చేశాం. ూఖాను పునరుద్ధరించాలని మేము వారిని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామన్నారు ఏఈఖీూఖా కన్వీనర్ శివ గోపాల్ మిశ్రా. కానీ ప్రభుత్వం మా డిమాండ్లను పట్టించుకోలేదు. ఇప్పుడు మేము నిరవధిక సమ్మెకు వెళ్లవలసి వచ్చిందని తెలిపారు ఏఈఖీూఖా కన్వీనర్ శివ గోపాల్ మిశ్రా.అఖిల భారత డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సి.శ్రీకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పనితీరుకు అంతరాయం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు 20 ఏళ్లుగా ఓపికగా నిరీక్షిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అన్ని ప్రభుత్వాలు తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులపై వివక్ష ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు.

## ధరణి సమస్యలకు పరిష్కారం...

వరంగల్, మార్చి 1, (న్యూస్ పల్స్) ధరణి పోర్టల్ లోని సమస్యలపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. సమస్యల పరిష్కారంతో పాటు తీసుకోవాల్సిన చర్యలపై ఓ కమిటీని కూడా నియమించింది. గత కొద్దిరోజులుగా ఈ కమిటీ ధరణి పోర్టల్ పై సమీక్ష చేస్తోంది. క్షేత్రస్థాయిలో కూడా పర్యటిస్తూ పలు సమస్యలను తెలుసుకునే పని చేస్తోంది. ఇటీవలే ప్రభుత్వానికి మధ్యంతర నివేదికను కూడా సమర్పించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది.ధరణి పోర్టల్ మార్గదర్శకాలను విడుదల చేసింది. సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు అధికారాలను బదలాయింపు చేసింది. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో మార్గదర్శకాల్లో వెల్లడించింది. ప్రభుత్వం మార్గదర్శకాల ఫలితంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం కలిగే అవకాశం ఉంది.వారం రోజుల పాటు ధరణి సమస్యలు పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించనుంది తెలంగాణ ప్రభుత్వం. తహసీల్దార్, ఆర్టీవో, అడిషనల్ కలెక్టర్ల, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు ఏర్పాటు కానున్నాయి. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచనున్నారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ప్రచురించబడి ఆగిపోయిన అప్లికేషన్స్, ఫోటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించనున్నారు. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యల వివరాలను కూడా సేకరించనున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సీసీఎల్ఏ పర్యవేక్షిస్తుందని ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది.మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది ప్రభుత్వం. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలని సూచించింది. అభ్యర్థుల ఫోన్ నెంబర్ల ద్వారా వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని వివరించింది. పెండింగ్ దరఖాస్తులను మార్చి ఒకటి నుంచి 9వ తేదీలోగానే క్లియర్ చేయాలని స్పష్టం చేసింది.భూరికార్డుల నిర్వహణకు గత ప్రభుత్వం ఈ ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. ఈ పోర్టల్ నిర్వహణ సర్వ అధికారాలను కూడా కలెక్టర్లకే కట్టబెట్టింది. ఫలితంగా చాలా దరఖాస్తులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. దీని ద్వారా చాలా మంది భూహక్కుదారులు? తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ అంశాలను ఎన్నికల హామీలో ప్రధానంగా ప్రస్తావించింది కాంగ్రెస్. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను కూడా రద్దు చేసి భూమాతగా మారుస్తామని ప్రకటించింది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ధరణి పోర్టల్ సమస్యలపై దృష్టి పెట్టింది. పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఏర్పాటైనా కమిటీ నుంచి మధ్యంతర నివేదికను తీసుకున్న సర్కార్?. తక్షణమే చేయావల్సిన మార్పులపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే? తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. చిన్న చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చూస్తోంది.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ వ్యవహరిస్తున్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు మా భూమి సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ధరణి పోర్టల్ ఉన్న సమస్యలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశించింది.

## 300 కుటుంబాలు టీడీపీ వీడి వైఎస్సార్సీపీలోకి చేరిక



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01 నంద్యాల పట్టణం లోని దేవనగర్, మూల్లాన్ పేట, నూనెపల్లె, ఉప్పరిపేట, ఫారుక్ నగర్ ప్రాంతాలకు చెందిన టీడీపీ మరియు జనసేన పార్టీలను వీడి వైఎస్సార్సీపీలోకి 300 కుటుంబాలు చేరారు. వైఎస్సార్సీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి, దేవనగర్ బాష, సుధీర్, అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి అర్జున్, కారుర వికుమార్, రవికిరణ్, మణికంఠల ఆద్వర్యంలో ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి సమక్ష్యంలో చేరారు. వీరందరిని ఎమ్మెల్యే పార్టీకండువాలను కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. పార్టీ భలోేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని వారికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవనగర్, ముల్లాన్ పేట, నూనెపల్లె, ఉప్పరిపేట, ఫారుక్ నగర్ మద్దిలేటి, మోహిత్, అరుణ్బాష, సైపుద్దీన్, పూరి, హుసేన్, ప్రతాప్, షబ్బీర్, హర్ష, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం, మార్చి 1 :అనంతపురం నగర శివారులోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ను కమిషనర్ మేఘ స్వరూప్తో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. గురువారం రాత్రి డంపింగ్ యార్డ్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే అనంత.. శుక్రవారం ఉదయాన్నే అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను డంపింగ్ యార్డ్ వద్ద పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. అగ్నిమాపక శాఖ అధికారుల తో మాట్లాడారు. ఇక్కడ ఒకే సారి మంటలు చుట్టూ వ్యాపించడం పట్ల వారు అనుమానం వ్యక్తం చేశారు. కాగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, బయటి వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని కమిషనర్ మేఘ స్వరూప్ సూచించారు. మంటలు అదుపులోకి వచ్చాయని, అయితే కింది భాగంలో అగ్ని కీలలు ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎక్కడా మంటలు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పరిస్థితి ఉన్నా తమకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే అనంత, కమిషనర్ మేఘ స్వరూప్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి మృతి

రాయచోటి ,అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం బోయపల్లి వద్ద రాయచోటి-గాలివీడు రహదారి పై ట్రాక్టర్ ను బైక్ అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వైయస్సార్సీపి సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందగా అతని స్నేహితుడు గజపతి గాయపడ్డాడు. భరత్ కుమార్ రెడ్డి రామాపురం మండలంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి తన స్నేహితుడు తో కలిసి బైక్ పై తన స్వగ్రామమైన గాలివీడుకు వెళుండగా మార్గమధ్యంలో ప్రమాదం చోటు చేసుకుంది. భరత్ కుమార్ రెడ్డి మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ కి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆస్పత్రి కి చేరుకొని బ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి, తాను ఓ మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## హంగామాతో టీడీపీ ప్రచారం షురూ

కళ్యాణదుర్గం,టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు భారీ హంగామాతో తన ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ అభ్యర్థిత్వం ఖరారయ్యాక ఆయన తొలిసారి పట్టణానికి వచ్చారు. అనంతపురం నుంచి వందలాది వాహనాలతో బయలుదేరి కళ్యాణదుర్గంలో ర్యాలీ నిర్వహించారు. సురేంద్రబాబు వస్తున్నారన్న సమాచారంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు పట్టణానికి చేరుకున్నారు. టీ సర్కిల్లో బాణసంచా పేల్చి ఆయనను స్వాగతించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ, కళ్యాణదుర్గం టీడీపీకి కంచుకోట అని, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీడిపల్లి, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేస్తామని అన్నారు.

# సమరానికి సై...

విజయవాడ, మార్చి 1 ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. మరో పది పదిహేను రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇక వచ్చే 45 రోజుల్లోనే ఎన్నికలు జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో ఎన్నికల సమరానికి అధికార, ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. అధికార వైసీపీ ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో మార్పులు చేసి.. 45 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించింది. వచ్చే 45 రోజుల్లో కనీసం నాలుగైదు సార్లు ఓటర్లను కలవాలని ప్లాన్ చేస్తోంది వైసీపీ. ఇదేసమయంలో ప్రతిపక్ష పార్టీ ఇంకా అభ్యర్థుల ప్రకటనపై నాన్చుతోంది. ప్రస్తుతానికి 99 నియోజకవర్గాలకు ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించాయి టీడీపీ-జనసేన. ఐతే ఈ 99లో చాలా చోట్ల అసంతృప్తులు చల్లారడం లేదు. ఇక జనసేనలోనూ సీట్ల లొల్లి పెరుగుతుండటంతో కూటమి రాజకీయం గందరగోళంగా కనిపిస్తోంది.ఏడు విడతల్లో దాదాపు 69 నియోజకర్గాలకు కొత్త సమన్వయకర్తలను నియమించింది వైసీపీ.. దాదాపు 33 మంది సిట్టింగ్లకు సీట్లు నిరాకరించింది. గెలుపు గుర్రాలకే టికెట్లు అని ప్రకటించిన సీఎం జగన్.. ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతామని బెదిరించినా, వెనక్కి తగ్గలేదు. సర్వే ఫలితాల ప్రకారం ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న వారిని పక్కన పెట్టారు. పార్టీలో సుదీర్ఘ కసరత్తు చేసి పార్టీకి మరమ్మతు చేయాల్సిన చోట.. మార్పులతో కొత్త పుంతలు తొక్కించారు. ఇక తాజాగా జరిగిన మేము సిద్ధం.. మా పోలింగ్ బూత్ సిద్ధం సభలో మార్పుల ప్రక్రియ పూర్తయిందని ప్రకటించారు సీఎం జగన్.. అంటే దాదాపు 100 నియోజకవర్గాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జులకే మళ్లీ టికెట్ దక్కే అవకాశం ఉంది. జగన్ ప్రకటనతో ఇక వైసీపీలో మార్పులు లేనట్లేనని భావిస్తున్నారు. దాదాపు ఇన్చార్జులు అందరికీ టికెట్లు ఇస్తామని, ఒకటి రెండు చోట్ల మాత్రమే మార్పులు ఉంటాయని సీఎం చెప్పడంతో వైసీపీ ఎమ్మెల్యేల్లో హుషారు పెరిగింది. ఏడు విడతల్లో మార్పులు చేయడం.. 33 మందిని పక్కన పెట్టి, మరికొందరిని నియోజకవర్గాలు మార్చడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఇన్నాళు అలజడి కనిపించింది. తమకు టికెట్లు దక్కుతాయా? లేదా? అన్న టెన్షన్ ఎక్కువగా ఉండేది. సీఎం జగన్ భరోసాతో మిగిలిన ఎమ్మెల్యేలు తమ సీటు సేఫ్ అనుకుంటూ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.అంతేకాకుండా వచ్చే 45 రోజులు ఏం చేయాలో? ఎలాంటి వ్యూహాలు అనుసరించాలో? అన్నదానిపై ఎమ్మెల్యేలు, ఇన్చార్జులకు కర్తవ్యబోధ చేశారు సీఎం జగన్.. ఎన్నికల యుద్ధానికి సకల అస్త్రాలు సిద్ధం చేసుకుని ప్రజాక్షేత్రంలో తిరగాలని సూచించారు. ఇలా వైసీపీ సమరోత్సాహంతో ప్రజల్లో దూసుకుపోయే ప్రయత్నం చేస్తుండగా, ప్రతిపక్ష టీడీపీ-జనసేన కూటమి మాత్రం ఇంకా ఎలా ముందుకు వెళ్లాలో తేల్చుకోలేకపోతోంది.ఎన్నికల సన్నాహాల్లో భాగంగా తొలి జాబితాలోనే ఉమ్మడిగా 99 మంది ఎమ్మెల్యేలను ప్రటించింది టీడీపీ-జనసేన కూటమి. ఈ నెల 23న ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేశారు. ఐతే చాలా చోట్ల కొత్తవారికి అవకాశం ఇవ్వడం, జనసేన ఆశించిన సీట్లలో టీడీపీ అభ్యర్థులను ప్రకటించడంతో అసమ్మతి భగ్గమంది. అంతేకాకుండా.. తొలి లిస్టులో సీనియర్లను పక్కన పెట్టడం కూడా అసంతృప్తికి దారితీస్తోంది. ప్రస్తుతానికి టికెట్ దక్కని నేతలు గుంభనంగా వ్యవహరిస్తున్నారు.నాలుగు రోజులుగా టీడీపీ అధినేత చంద్రబాబు ఒకవైపు, జనసేనాని మరోవైపు అసమ్మతులను బుజ్జగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్తగా టికెట్లు దక్కించుకున్న వారు నియోజకవర్గాల్లో తిరగలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు చాయిస్తో టికెట్ కైవసం చేసుకున్న పి.గన్నవరం అభ్యర్థి మహాసేన రాజేశ్కు వ్యతిరేకంగా ఆ నియోజకవర్గంలో రెండు పార్టీల కార్యకర్తలు తిరుగుబాటు చేస్తుండటం హీట్ పుట్టిస్తోంది. అదే విధంగా గజపతినగరం, కల్యాణదుర్గం, కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో పరిస్థితులు సర్దుకోలేదు. మొత్తంగా తొలి జాబితా టీడీపీ-జనసేన కూటమికి తలనొప్పిగా మారడంతో రెండో జాబితాపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇంకోవైపు కూటమి నుంచి టీడీపీ రా కదలిరా సభలు నిర్వహిస్తోంది. జనసేనాని పవన్ వారాహియాత్ర పత్తా లేకుండా పోయింది. ఇప్పుడు ఉమ్మడిగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన జెండా సభ తర్వాతైనా పరిస్థితుల్లో ఏమైనా మార్పు వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. కూటమి పార్టీలు సభలకే పరిమితమవగా, అధికార పార్టీ జనం బాట పట్టడం ద్వారా ప్రతిపక్షంపై పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. ఏదిఏమైనా వచ్చే పది పదిహేను రోజులే రెండు ప్రధాన పార్టీలకు కీలకంగా చెబుతున్నారు.అసమ్మతులను, అసంతృప్తులను సర్దుబాటు చేయలేకపోతే టీడీపీ-జనసేన కూటమికి నష్టమని అభిప్రాయపడుతున్నారు పరిశీలకులు. ఇదే సమయంలో పార్టీలో అన్ని రకాలుగా సర్దుబాటు చేసుకుని వైసీపీ దూకుడుగా వ్యవహరిస్తుండటం ఆ పార్టీకి కొంత అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తానికి వచ్చే కొద్దిరోజుల్లో జరిగే పరిణామాలే ఏపీ రాజకీయాలను శాసిస్తాయంటున్నారు.

# గరం గరంగా గోదావరి రాజకీయం

కాకినాడ, మార్చి 1 గోదావరి తీరంలో రాజకీయం గరం గరంగా మారుతోంది. పొత్తు రాజకీయంపై అసంతృప్తి ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. తమ పార్టీకి కేటాయించిన సీట్లపై జనసైనికులు సంతృప్తి చెందడం లేదు. తాము పోటీ చేస్తామంటే.. తాము పోటీ చేస్తామని నానా యాగీ చేస్తున్నారు. ఆమరణ నిరాహారదీక్షలు, పాదయాత్రలు, ధర్నాలు, ఆందోళనలతో జనసేనానిపై ఒత్తిడి పెంచుతున్నారు. గోదావరి తీరంలో ఎందుకీ అల్లకల్లోలం..? సీట్ల ప్రకటనపై జనసైనికులకు ఉన్న అభ్యంతరాలేంటి?టీడీపీ-జనసేన పొత్తు ఎలాంటి ఫలితం ఇస్తుందనే ఉత్కంఠ పెరిగిపోతోంది. రెండు పార్టీలూ ఉమ్మడిగా తొలి జాబితా విడుదల నాటి నుంచి చాలా నియోజకవర్గాల్లో అసంతృప్తి స్వరాలు వినిపించాయి. ముఖ్యంగా జనసేన బలంగా ఉన్నట్లు చెబుతున్న గోదావరి జిల్లాల్లో ఈ పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సీట్ల సర్దుబాటును ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు జనసైనికులు. మూడు రోజులుగా అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నా.. అధిష్టానం నుంచి బుజ్జగింపులు, భరోసా వంటివేవీ కనిపించకపోవడంతో మరింత రగిలిపోతున్నారుఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉన్న ఏకైక జిల్లా ఇదే.. ఈ జిల్లాలో మొత్తం 11 మంది అభ్యర్థులను ప్రకటించాయి టీడీపీ-జనసేన. ఇందులో టీడీపీ అభ్యర్థులు 9మంది కాగా, జనసేన అభ్యర్థులు ఇద్దరు. ఐతే ఈ జిల్లాలో 9 సీట్ల నుంచి పోటీకి జనసేన నేతలు ప్రణాళిక వేసుకున్నారు. కనీసం ఆరు నియోజకవర్గాల్లోనైనా సర్దుకుపోవాలని భావించారు. కానీ, ప్రస్తుతం ప్రకటించిన రెండుతోపాటు గతంలో గెలిచిన రాజోలులో జనసేన పోటీ చేయనుంది. ఇక మిగిలిన ఏడు స్థానాల్లో జనసేనకు ఎన్ని ఇస్తారో క్లారిటీ లేకపోవడంతో ఎమ్మెల్యే ఆశావహులు ఆందోళన చెందుతున్నారు.జిల్లాలో జగ్గంపేట, పెద్దాపురం, మండపేట, కొత్తపేట, ముమ్మిడివరం సీట్లను టీడీపీ తీసుకోవడంపై జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఐదు సీట్లలో కచ్చితంగా పోటీ చేయాలనే ఉద్దేశంతో చాలా కాలంగా అక్కడ పని చేసుకుంటున్నారు జనసేన నేతలు. ఐతే ముందస్తు సమాచారం ఏదీ లేకుండా, ఏకంగా టికెట్లు ప్రకటనతో కంగుతిన్న జనసేన నేతలు.. తమ భవిష్యత్ ఏంటని అధిష్టానాన్ని నిలదీస్తున్నారు. ఈ సీట్లలో కొన్ని అయినా తిరిగి తీసుకోవాలని అధినేత పవన్కు అల్టిమేటం జారీ చేస్తున్నారుప్రధానంగా జనసేన కచ్చితంగా పోటీ చేస్తామనుకున్న సీట్లను టీడీపీకి తీసుకోవడంతోనే ఎక్కువగా అసంతృప్తి కనిపిస్తోంది. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేశ్కు సైతం ఇదే అనుభవం ఎదురవడంతో.. మిగిలిన చోట అసంతృప్తిని అడ్డుకోలేకపోతున్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనే ఉద్దేశంతో దుర్గేశ్ చాలా కాలంగా పనిచేస్తున్నారు. పొత్తు ఖరారయ్యాక.. జనసేన పోటీ చేసే మొదటి సీటు రాజమండ్రి రూరల్ అనే ప్రచారం కూడా జరిగింది. దీంతో దుర్గేశ్ కూడా పోటీకి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.ఈ దశలో ఆయన్ను నిడదవోలు వెళ్లాల్సిందిగా పార్టీ కోరుతోంది. ఈ పరిణామంతో షాక్ తిన్న దుర్గేశ్ అభిమానులు కడియం నుంచి రాజమండ్రికి పాదయాత్ర చేస్తూ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. రాజమండ్రి రూరల్కి ఎవరినీ అభ్యర్థిగా ప్రకటించకపోవడం వల్ల జనసేన తీసుకోవాలని కోరుతున్నారు. ఇక జనసేనకు కేటాయిస్తామంటున్న నిడదవోలులో టీడీపీ నేతలు సహాయ నిరాకరణ ప్రకటనలు చేస్తున్నారు. కాకినాడ రూరల్లో కూడా ఇలాంటి లొల్లే కనిపిస్తోంది.ఇక జగ్గంపేట, కొత్తపేట, పెద్దాపురం నియోజకవర్గాల్లోనూ అసంతృప్తి నేతలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నారు. జగ్గంపేట జనసేన ఇన్చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర రెండు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నారు. జగ్గంపేటను టీడీపీకి కేటాయించడాన్ని జీర్ణించుకోలేని సూర్యచంద్ర అచ్యుతాపురంలో అమ్మవారి గుడిలోకి వెళ్లి ఆమరణ దీక్షకు పూనుకోవడం హీట్ పుట్టిస్తోంది. మరోవైపు పి.గన్నవరం నియోజకవర్గంలోనూ గందరగోళం నెలకొనడం కూటమిపై ప్రభావం చూపుతోంది. రాజోలు నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించడంతో పి.గన్నవరం టికెట్ ఆశించిన మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు టీడీపీకి రాజీనామా చేశారు.పి.గన్నవరం టికెట్ను తనకు కాదని మహాసేన రాజేశ్కు కేటాయించడంతో సూర్యారావు వైసీపీలో చేరిపోయారు. ఇక్కడ రెండు పార్టీల కార్యకర్తలు కూడా మహాసేన రాజేశ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయని చెబుతున్నారు. అంబాజీపేటలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు, పరసర్పం దాడులు చేసుకోవడమే కాకుండా, అమలాపురం పార్లమెంట్ ఇన్చార్జి హారీశ్ మాదుర్ వాహనాన్ని ధ్వంసం చేశారు.ఇలా కీలకమైన తూర్పుగోదావరి జిల్లాలో కూటమి రాజకీయం గరంగరంగా మారడంతో పొత్తు రాజకీయం సాఫీగా కొనసాగుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రెండు పార్టీల అగ్రనేతలు సమన్వయంతో పనిచేస్తున్నా, క్షేత్రస్థాయిలో ఇరువైపులా సర్దిచెప్పే పరిస్థితి కనిపించకపోవడంతోనే అలకలు, అసంతృప్తులు ఎక్కువగా కనిపిస్తున్నాయంటున్నారు పరిశీలకులు. ఈ పరిస్థితుల్లో ఓటు బదిలీ సక్రమంగా జరుగుతుందా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పిల్లి పోరు... పిల్లి పోరు... ఇంతియాజేనా

కర్నూలు, మార్చి 1 సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి ఇంతియాజ్ అహ్మద్ వైసీపీలో చేరారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.తాజాగానే ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ అందజేశారు. ఆయన మైనారిటీ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తు?న్నారు. వీఆర్ఎస్ ఇచ్చిన వెంటనే? ఇవాళ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు అభ్యర్థిగా ఇంతియాజ్ బరిలోకి దిగనున్నారని తెలుస్తోంది. ఇంతియాజ్ వీఆర్ఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది.ఇంతియాజ్ అహ్మద్ ది సొంత జిల్లా కర్నూలు. ఆయన గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇంతియాజ్ పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉంది. అయితే రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశంతో ఇంతియాజ్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేశారని తెలిసింది. ఆయన కర్నూలు ఎమ్మెల్యే స్థానానికి వైసీపీ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇంతియాజ్ మైనారిటీకి చెందిన వ్యక్తి కావడం వైసీపీకి లాభిస్తుందని అధిష్టానం అంచనా వేస్తుంది.నిజాయితీ గల అధికారిగా పేరున్న ఇంతియాజ్..తన కుటుంబం నిర్వహించే ట్రస్ట్ ద్వారా ప్రజా సేవలో చురుకుగా ఉంటున్నారు. తన బావ డాక్టర్ కె.ఎం.ఇస్మాయిల్ కర్నూలు నగరంలో రూ.2 వైద్యుడిగా పేరుపొందారు. డాక్టర్ ఇస్మాయిల్ హుస్సేన్ కోవిడ్ -19 సమయంలో మరణించారు. అతను తన సేవలను పేదలకు విస్తరించడానికి కరోనా మహమ్మారిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పేదలు డాక్టర్ ఇస్మాయిల్ హుస్సేన్ దగ్గర చికిత్స పొందేందుకు కర్నూలుకు వచ్చేవారు. కర్నూలు వైసీపీలో రెండు గ్రూపుల మధ్య హోరాహోరీ పోరు సాగుతున్న నేపథ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు అసెంబ్లీకి ఇంతియాజ్ ను సిద్ధం చేశారు. గత కొన్నేళ్లుగా సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, స్థానికంగా ఉన్న ఎస్వీ మోహన్ రెడ్డి టికెట్ల కోసం ఒకరిపై ఒకరు ఎత్తులు వేస్తు?న్నారు. ఇంతియాజ్ ఎంట్రీతో ఈ గొడవకు తెరపడుతుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి.ఇంతియాజ్ చేరికతో కర్నూలు రాజకీయం ఆసక్తికరంగా మారటం ఖాయంగా ఉంది. ఎస్వీ మోహన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మధ్య టికెట్ ఫైట్ నడుస్తుండగా?. ఇంతియాజ్ ఎంట్రీతో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో తెగ మార్పులు చేస్తున్న వైసీపీ అధినాయకత్వం?. కర్నూలు సీటు విషయంలో ఎవరివైపు నిలుస్తుందనేది చూడాలి?!

# షర్మిల సాధించేది ఏమిటీ



విజయవాడ, మార్చి 1,వైఎస్ షర్మిలకు తన తండ్రి రాజశేఖర్ రెడ్డి నుంచి పట్టుదల వచ్చిందేమో కాని.. పట్టువిడుపులు మాత్రం అలవర్చుకోలేదు. అందుకే రాజకీయంగా ఆమె తప్పటడుగులు వేస్తున్నారు. ఏదో రగడ చేయడం మీడియాలో హైలెట్ కావడం తప్పించి షర్మిలకు పొలిటికల్గా ఎలాంటి ప్రయోజనం ఇంతవరకూ లేదన్నది వాస్తవం. అసలు షర్మిల కు రాజకీయ వ్యూహాలు ఏవైనా ఉన్నాయా? అంటి ప్చ్... అని అనడం తప్ప మరేమీ అనలేని పరిస్థితి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా తనను ప్రజలు ఆదరిస్తారన్న భ్రమలో ఆమె గడుపుతున్నారు. ఆ భ్రమతోనే రాంగ్ స్టెప్లు వేస్తూ ఎప్పుడూ రోడ్డుపైనే ఉండాల్సిన స్థితిని చేతులారా తెచ్చుకుంటుందని రాజశేఖర్ రెడ్డి అభిమానులే వ్యాఖ్యానిస్తున్నారు. అసలు తెలంగాణలో పార్టీ పెట్టాల్సిన పరిస్థి?తి ఎందుకు వచ్చింది. సాధ్యాసాధ్యాలను ఆలోచించారా? వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ప్రజలు పట్టం కడతారా? అది ఒకప్పుడు.. ఇప్పుడు అందరూ పాదయాత్రలు చేస్తుండటంతో దానికి విలువ లేకుండా పోయింది. కేసీఆర్ ఏం పాదయాత్ర చేశారని రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు? తెలంగాణ ప్రజలు తనను దగ్గరకు తీసుకోరని తెలిసి పార్టీని పెట్టిని చేతులు కాల్చుకున్నారు. చేతులే కాదు కాళ్లు కూడా బొబ్బలెక్కేలా పాదయాత్ర చేస్తూ పెడబొబ్బలు పెట్టారు. కేసీఆర్ ను, అప్పటి మంత్రులను వ్యక్తిగతంగా దూషణలకు దిగారు. ఫైర్ బ్రాండ్ అనే పేరు తెచ్చుకోవాలన్న తపన షర్మిలలో ఎక్కువగా కనపడుతుంది. తెలంగాణలో పార్టీని మడతపెట్టి కాంగ్రెస్ లో చేరిపోయారు. అదేదో ముందే కాంగ్రెస్లో చేరి ఉంటే కాస్త గౌరవంగా ఉండేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ముఖ్యమంత్రి కాకపోయినా ముఖ్యమైన పదవి అయినా లభించేది. ఆ పనిచేయలేదు. ఇక తాను తెలంగాణలో పెట్టిన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలయ్యారు. ఇక ఇప్పుడు కూడా ఆమె ఊరికే ఉండటం లేదు. బలమైన ప్రతిపక్ష తెలుగుదేశానికి మించి కలరింగ్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రోడ్ల మీద అరుస్తూ.. అరెస్టయితే ప్రజలు ఓట్లు వేస్తారని అదే భ్రమలో షర్మిల ఉన్నట్లే కనపడుతుంది. ఏపీలో కూడా ఆమె చేసే రాజకీయం చూసి తన సొంత సోదరుడుపైనే విమర్శలు చేస్తుండటంతో ప్రధాన సామాజికవర్గం ఆమెకు దూరమయింది. . ఇంతకీ ఆమె ఏం సాధించాలని అనుకుంటుందని ఎవరైనా అడిగితే.. తెలంగాణలో కేసీఆర్ తన వల్లనే ఓడిపోయారని, ఇక్కడ తన అన్న జగన్ ను ఓడించడమే తన లక్ష్యమని చెబుతున్నారు. అంతే తప్ప ఇక్కడ ముఖ్యమంత్రి అవుతానని ధీమాగా ఆమె చెప్పలేకపోతున్నారు. అంటే ఇక్కడ కాంగ్రెస్ జీరో ఓటు బ్యాంకు ఉందని తెలుసు. కానీ అన్నతో అమీతుమీ తేల్చుకునేందుకు మాత్రమే షర్మిల ప్రయత్నిస్తున్నట్లుంది. కాంగ్రెస్ పార్టీ ఏపీలో కోలుకోవడం అంటే ఇప్పట్లో జరిగే పని కాదు. ఒకవేళ జగన్ ఓడినా కాంగ్రెస్ అధికారంలోకి రాదు. టీడీపీ, జనసేన కూటమి పవర్ లోకి వస్తుంది. మరి షర్మిల ఏం సాధించినట్లు అన్నను ఓడించానన్న తృప్తితో హైదరాబాద్ వెళ్లిపోతారా? లేక పార్టీని తాను బలోపేతం చేయలేకపోయానని చెప్పి ఇంటికే పరిమితమవుతారా? లేదంటే .. చంద్రబాబు సీఎం అయితే సంబరపడతారా? అంటూ సోషల్ మీడియాలో ఎదురవుతున్న ప్రశ్నలకు ఆమె వద్ద సమాధానం మాత్రం లేదు.

# ఒంగోలుకు ఒక న్యాయం... నెల్లూరుకు మరో న్యాయమా...

ఒంగోలు, మార్చి 1, వైసీపీ అధినేత జగన్ ఎందుకో మాగుంట కుటుంబంపై కినుక వహించినట్లు కనపడుతుంది. మాగుంట కుటుంబానికి టిక్కెట్ నిరాకరించడంతో ఆ ఫ్యామిలీ అభిమానులు నిరాశలో పడ్డారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి ఎంత ప్రయత్నించినా మాగుంట కుటుంబానికి ఒంగోలు ఎంపీ టిక్కెట్ ఇవ్వడానికి మాత్రం జగన్ ససేమిరా అంటున్నారు. మాగుంట కుటుంబంలో టిక్కెట్ ఇవ్వకపోవడానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ అని చెబుతున్నారు. అందువల్లనే జగన్ ఆ కుటుంబాన్ని దూరంగా ఉంచారంటున్నారు. ఆ కుటుంబానికి ప్రత్యేకంగా ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, ఆర్థికంగా బలమైన, సామాజికవర్గ పరంగా కూడా మంచి పట్టున్న నేత అయినా ఆయనను కావాలని పక్కన పెట్టారన్న విమర్శలున్నాయి. కేవలం వైవీ సుబ్బారెడ్డి వల్లనే మాగుంట కుటుంబాన్ని పక్కన పెట్టారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. తన కుమారుడికి ఒంగోలు టిక్కెట్ ఇవ్వకపోతే, మాగుంట కుటుంబానికి కూడా ఇవ్వవద్దంటూ వైవీ సుబ్బారెడ్డి మెలిక పెట్టారని, జగన్ వైవీ మాటను కాదనలేకపోయారన్న వాదన కూడా వైసీపీలో వినిపిస్తుంది. పైకి మాత్రం ఆయన ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆయనతో పాటు కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పేరు కూడా ఉండటంతో ఇవ్వలేదని పార్టీ నేతలు చెబుతున్నారు. మాగుంట రాఘవరెడ్డికి మార్కాపురం, గిద్దలూరు అసెంబ్లీ టిక్కెట్ అయినా ఇవ్వాలని కోరినా జగన్ తిరస్కరించినట్లు పార్టీ వర్గాల నుంచి తెలుస్తోంది మరి అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడిగా ఉండి, తర్వాత అప్రూవర్ గా మారిని శరత్ చంద్రారెడ్డిని నెల్లూరు పార్లమెంటు ఇన్‌ఛార్జిగా నియమించనున్నారని వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే మాగుంట కుటుంబానికి, శరత్ చంద్రారెడ్డి కుటుంబానికి మధ్య తేడా ఏంటన్న ప్రశ్న ఒంగోలు వైసీపీ నేతల నుంచి వినిపిస్తుంది. మాగుంట కుటుంబం కొన్ని దశాబ్దాలుగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అనేక నియోజకవర్గాల్లో తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం మాత్రమే కాకుండా విద్యాసంస్థలను కూడా నిర్వహిస్తుంది. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరగా ఉన్న మాగుంటను కాదని నెల్లూరుకు శరత్ చంద్రారెడ్డిని ఎందుకు తీసుకొచ్చారని కొందరు నిలదీస్తున్నారు. పక్కపక్క జిల్లాలు కావడంతో... అయితే అదే సమయంలో ఒంగోలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని నియమించినా ఆయన మాగుంటకు సరిపోయే నేత కాదన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. విజయసాయిరెడ్డి బంధువు కాబట్టే ఆయనకు సీటు ఇచ్చారా? దూరం కావడంతో ఆర్థికంగా బలవంతుడు కావడంతోనే శరత్ చంద్రారెడ్డి పేరు బయటకు వచ్చింది. ఒంగోలు, నెల్లూరు పక్క పక్క జిల్లాలు కావడంతో అక్కడ ఒక న్యాయం.. ఇక్కడ ఒక న్యాయం ఎందుకు అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒంగోలుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో పనికి రాని మాగుంట కుటుంబం.. నెల్లూరుకు అదే కేసులో అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డిని నియమిస్తే జగన్ పరువు పెన్నాలో కలసిపోయినట్లేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి

## చట్టభద్ధం గా కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఎన్నికలు



కర్నూలు ( విభారె) నగర బ్రాహ్మణ సంఘం ఎన్నిక బైలా ప్రకారం 35 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయినా తరువాత కార్యవర్గ సభ్యుల చే అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి ఎన్నికలు జరుగుతుంది.కాని 35 మంది కి లోపు కార్యవర్గ సభ్యులు నామినేషన్ వున్న పక్షం లో కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా ప్రకటించవలెను. ఆ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి ని ఎన్నుకొన్నారు. అదేవిధంగా మిగిలిన గవర్నింగ్ బాడీ ని ఎన్నుకోవడం జరిగింది.అని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ తెలిపారు.కొంతమంది స్వార్ధం తో సంఘం లో లెక్కలు చెప్పకుండా సంఘం కు రాజీనామా చేసి ప్రాథమిక సభ్యత్వం లేనివారు, సంఘం కు ఎటువంటి సభ్యత్వం లేనివారు ఎన్నికలు సక్రమంగా లేవనడం హాస్యాస్పదం. కోర్ట్ లో వివాదం కేసు నంబర్ బనీజూ 05/ 2021 గా నాలుగు సంవత్సరాలుగా జూవనిటతినిణ లో వున్నందున ఎన్నికలు శ్రీజీబివ అయింది అని తెలిపారు.ప్రస్తుతం 28 మంది సభ్యులు కల కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం బ్రాహ్మణ అభివృద్ధి కి బ్రాహ్మణ సమస్యల పరిస్కారం కు కృషి చేస్తుందని తెలిపారు.

## పోలింగ్ స్టేషన్ల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01-సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోఉంచుకుని పోలింగ్ స్టేషన్లు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ప్రైమరీ పాఠశాల. సత్రం స్కూల్. మున్సిపల్ టౌన్ హాల్. బొల్లెదుల వీధి. అనకల పేట. హరిజన వాడ గాంధీజీ మున్సిపల్ ప్రేమరి స్కూల్ . పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, నీటి వసతి, ర్యాంపులు ఇతరత్రా వసతులను కల్పిం చాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. డీఈవో. ఎమ్ ఈఈ ఇంజినీర్ రమణమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. డిప్యూటీ తహసీల్దార్ రమాదేవి . ఆర్ డబ్యు ఎస్ ఏఈ రామచంద్రాచారి బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

## మద్యంపై యుద్ధానికి మేము సిద్ధం

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01-రాష్ట్రంలో అధికారం కోసం ఓట్లు వేయించుకోవటానికి నువ్వు సిద్ధం అంటే గతంలో మహిళా లోకానికి ఇచ్చిన హామీని మద్యం నిషేధించకపోవడం పై నీపై యుద్ధానికి మేము సిద్ధం అంటూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య వారు సవాల్ విసిరారు, అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని నిషేది స్తానన్న వాగ్దానానికి వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉండాలనికోరుతూశుక్రవారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల జిల్లాసమితి ఆధ్వర్యంలో మద్యాన్ని నిషేధించాలని కోరుతూ స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి సాయిబాబా నగర్ వద్ద ఉన్న మద్యం షాపు ధర్నా నిర్వహించారు. మద్యం షాపు యాజమాన్యం హుటా హుటిన మద్యం షాపును మూసేసి బయటికి వెళ్లారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు రజిత. షమీం బేగం. లక్ష్మీదేవి. హసీనా నారాయణమ్మ. లక్ష్మీదేవి. ప్రమీల. స్వాతి.మృతుజాభి. సుశీలమ్మ. పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 1 ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 3 తేదీ నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ శుక్రవారం ఉతర్వులు జారీ చేశారని డోన్ మండల పరిధిలోని ఉడుములపాడు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జాస్మిన్ తెలిపారు మార్చి 3 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, వచ్చే నెల, ఏప్రిల్ 21న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు ఆదర్శ పాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్ తో తెలుగు/ ఇంగ్లీషు మీడియములో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజులు కట్టనవసరం లేదని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ . 150; ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 75 లను మార్చి 2 నుంచి మార్చి 31 వరకు నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్ డెబిట్ కార్డులను ఉపయోగి పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. తద్వారా కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో http://www.cse.ap.gov.in/ లేదా https://ap ms. ap cfs s.in ని దరఖాస్తు చేసుకోవాలి. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలోఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు సాధించాలి. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని వారు తెలిపారు.



మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని/ మండల విద్యాశాఖాధికారిని కానీ సంప్రదించవచ్చు అన్నారు ప్రవేశ అర్హతలివి: 1) వయస్సు: ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించినవారై ఉండాలి. 2సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో నిరవధికంగా 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి. 3)దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రము కొరకు http://www.cse.ap.gov.in ని లేదా https://apms.apcfss.in/ని/ చూడగలరని తెలిపారు

# సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01-రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 4వ తేదీ బనగానపల్లె పట్టణానికి రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సియం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బనగానపల్లె పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు పనులు చేపట్టి సీఎం పర్యటనను సాఫీగా విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేయకుండా వాటరింగ్ పెద్దఎత్తున చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. గ్రీన్ రూమ్, సభా వేదిక, విజిటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలలో కల్తీ లేకుండా జాగ్రత్తగా చెక్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభా వేదిక ప్రాంతంలో ప్రాపర్ గా త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్టీవో శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్డీఓలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర రెడ్డి, మిరియాల దాసు సంబంధిత జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారి సుధాకర్ రెడ్డి వైసీపీ కండువా కప్పుకో: జిల్లా సిపిఐ నాయకులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01 .రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బనగానపల్లె పర్యటన సందర్భంగా నంద్యాలలో విద్యాలయాలను ఆదివారము తెరిపించి సోమవారం సెలవు ప్రకటించాలని జీవో జారీ చేయడంపై జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రంలో సెలవు దినాలైనా ఆదివారం రోజు ఏ స్కూల్లో ఏ ఆఫీసులో తెరవడం లేదు కానీ నంద్యాల డీఈవో సుధాకర్ రెడ్డి ఒక కొత్త వరువడిని తెచ్చేందుకు పాఠశాలలో ఉన్న బస్సుల కోసం ఆదివారాలు పాఠశాలలు తెరిపించి సోమవారము సెలవు ప్రకటించమని ప్రకటన జారీ చేయడం ఆ బస్సులలో బనగానిపల్లిలో జరుగుతున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు జనాలను తరలించేందుకు ఇలాంటి దౌర్భాగ్యపు పనులు చేసేందుకు విద్యాధికారి సుధాకర్ రెడ్డి తన ఉద్యోగం మానుకొని వైసిపి కండువా కప్పుకొని తిరగాలని తెలిపారు. డీఈఓ సుధాకర్రెడ్డి కి జారీ చేసిన జీవోను ఉపసంహరించుకొని యధావిధిగా పాఠశాలను ఆదివారము సెలవు దినాన్ని యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో సిపిఐ ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు సంసిద్ధంగా ఉన్నామని సీపీఐ నాయకులు హెచ్చరించారు.

## 8వ తరగతి విద్యార్థులకు టాబ్ ల పంపిణీ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 1 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు టాబ్ లను పంపిణీ చేసినట్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. 184 మంది 8వ తరగతి విద్యార్థులకు వారి పేరెంట్స్ సమక్షంలో ఆయా తరగతుల ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. టాబ్ లను జాగ్రత్తగా ఉపయోగించాలన్నారు. సబ్జెక్టు కంటెంట్ ను బైజూస్ ఆప్ ద్వారా అర్థం చేసుకోవచ్చన్నారు. పుస్తకాల ద్వారా చదువుకున్న విషయాన్ని మరింత స్పష్టమైన సమాచారం కొరకు ఈ టాబ్ లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మయ్య, వెంకట లక్ష్మి,అల్లిపిర, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి,మద్దిలేటి, సుబ్బారాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్,లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మి ప్రభావతి,హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు

## పన్నులు సకాలంలో చెల్లించండి

### వడ్డీ మాఫీ పొందండి - కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01-నంద్యాల పట్టణ పరిధిలో ఇంటి పన్ను ఖాళీ స్థలం పన్నులకు ప్రభుత్వం వడ్డీ మాఫీ చేసిందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, 2023-24 ఆర్థిక సంవత్సరము వరకు ఉన్న ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలముల పన్నుల బకాయిలతో సహా ఏకమొత్తంగా ది:31-03-2024లోగా చెల్లించు వారికి వడ్డీ మాఫీ పూర్తిగా చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి అన్నారు . ఆఫీసు పని దినములలో మీ యొక్క వార్డు సచివాలయం నందు, పురపాలక సంఘ కార్యాలయము నందు గల ప్రత్యేక కౌంటర్ల యందు కూడ చెల్లించవచ్చునని అన్నారు . సెలవు రోజులలో కూడా పురపాలక సంఘ కార్యాలయము మరియు సచివాలయం నందలి ప్రత్యేక కౌంటర్లు పని చేస్తాయని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 7 మందికి 7లక్షల25వేల



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 01-ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సంద్యాల పట్టణానికి చెందిన 7మంది లబ్ధిదారులకు 7 లక్షల 25వేల 500 రూపాయల చెక్ ను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పంపిణీ చేశారు. లబ్ధిదారుల తరుపున సీఎం జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యేకు నంద్యాల పట్టణ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూఅందుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు, సీఎం జగన్ మోహన్ రెడ్డికి లబ్ధిదారుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, అడ్వకేట్ ప్రతాపరెడ్డి, కిరణ్ కుమార్,తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**